MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 10-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ప్రభుత్వ విద్యా వ్యవస్థలో

# సమూల మార్పులు రావాలి

**మునుగోడు అభివృద్ధి కోసం నిస్వార్థంగా... నిజాయితీగా పనిచేస్తున్న...**

- పదో తరగతి విజేతలకు ప్రోత్సాహ నగదు బహుమతులు అందజేత...
- పెండింగ్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో పూర్తి చేయలేదు...
- ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరు...
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



9లో

ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలని, ఆ మార్పు తీసుకురావడానికి తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తన దృష్టి అంత విద్యా వ్యవస్థ మీదనే ఫోకస్ చేస్తున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు మండలం,పులి పలువుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి చదివి మొదటి, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 15 వేలు, 10వేలు, 7.5 వేల ప్రోత్సాహంను విద్యార్థులకు తన చేతుల మీదుగా అందజేశారు. అలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి 25 వేలు,15 వేలు,10 వేల రూపాయల ప్రోత్సాహకం అందిస్తానని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచంలో అత్యున్నత స్థాయికి వెళ్లిన వారందరూ ప్రభుత్వ బడుల్లో విద్యను అభ్యసించిన వారేనని విద్యార్థులకు తెలిపారు. బడి గుడితో సమానమని ప్రతి గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు.గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో చదివి 10వ తరగతిలో ప్రధమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15 వేలు, 10 వేలు, 7500 రూపాయల ప్రోత్సాహకం అందించమని,ఈ విద్యా సంవత్సరానికి ఈ ప్రోత్సాహకాన్ని పెంచుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు గొప్పగా ఉంటుందని తన అభిప్రాయాన్ని చెప్పారు.. మనం మన కుటుంబం గురించి ఎంత ఆలోచిస్తామో సమాజంలో ఉన్న పేద వాళ్ళ గురించి,గ్రామం గురించి, ప్రాంతం గురించి ఆలోచించినప్పుడే ప్రభుత్వ బడులు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద తాను బ్రతికున్నంత వరకు పేదలకు ఆర్థిక సహాయం చేస్తానన్నారు.

**చౌటుప్పల్, ఏప్రిల్ 9,క్రైమ్ మిర్రర్**

## మధుసూదన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

# అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**బీఆర్ఎస్ నేతలు వంగేటి లక్ష్మారెడ్డి, రాం నర్సింహగౌడ్**

**తుర్కయంజాల్, ఏప్రిల్ 9:** ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై కాంగ్రెస్ నేతలు అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాం నర్సింహగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిభట్ల సర్కిల్‌లో కోహెడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లక్ష్మారెడ్డి, రాం నర్సింహగౌడ్ మాట్లాడుతూ గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి చిల్లర వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. కోహెడ మార్కెట్ భూముల విషయంలో బీఆర్ఎస్ లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పకుండా... ఇష్టారాజ్యంగా మాట్లాడటం శోచనీయమన్నారు. చిలుక మధుసూదన్‌రెడ్డి భాష మార్చుకోవాలని హితవు పలికారు. సీఎం రేవంత్‌రెడ్డి మెప్పుకోసం, కొందరి స్వార్థప్రయోజనాల కోసం నోరు పారేసుకుంటే జాగ్రత్త అని హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తిరగనివ్వ బోమని హెచ్చరించారు. రైతుల శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో అవసరాలను దృష్టిలో పెట్టుకొని కోహెడలో 200 ఎకరాల్లో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ నిర్మించాలని గతంలో కేసీఆర్ శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు.

# పాఠశాల కూల్చివేత అనుమానాస్పదం వెంటనే విచారణ జరగాలి

## జాతీయ రహదారి విస్తరణకు సంబంధం లేకుండానే కూల్చివేత ఎందుకు?

- అధికారుల నిర్లక్ష్యం వల్లే కబ్జా యత్నం
- కలెక్టర్ స్పందనపై తీవ్ర అసంతృప్తి
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదు
- ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

9లో



# ధాన్యంలో తాలు లేకుండా చూసుకోండి.. రైతులకు వ్యవసాయ అధికారుల సూచన!

**క్రైమ్ మిర్రర్, నల్లగొండ:** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అవుతున్నాయి. మరికొద్ది రోజుల్లోనే పూర్తి స్థాయిలో ఓపెన్ కానున్నాయి. ఆధ్వర్యంలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి. కొన్ని కేంద్రాలకు మిల్లులు ఇంకా అలాట్ కాకపోవడంతో కొనుగోళ్లు మొదలు కాలేదు. వీలైనం త్వరగా అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



**తాలు, తేమ విషయంలో రైతులకు అధికారులు సూచనలు**

అటు ధాన్యం కొనుగోళ్ల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో ఏఈవోలు ధాన్యం నాణ్యతను పరిశీలిస్తున్నారు. తేమశాతంతో పాటు ధాన్యం క్వాలిటీని చూసి కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ధాన్యంలో తాలు, మట్టిపెళ్లలు ఉండకూడదని సూచిస్తున్నారు. ఒకవేళ తాలు ఉంటే శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు. తాజాగా కనగల్లు మండలం చిన్న మాధారం క్లస్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి(టాజుగూ) అభిలాష్ రెడ్డి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులకు కీలక సూచనలు చేశారు. ధాన్యంలో మట్టిపెళ్లలు, తాలు, పూర్తిగా తయారు కాని ధాన్యం లేకుండా చూసుకోవాలన్నారు. తేమశాతం 17 శాతాలనికి లోపు ఉండాలన్నారు. "రైతులు ధాన్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. తేమ నిర్ణీత పరిధిలోనే ఉండాలి. చక్కగా ఆరబెట్టి 17 శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ ఎవరి ధాన్యంలోనైనా తాలు ఉంటే, ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్యాడీ క్లీనర్ సాయంతో శుభ్రం చేసుకోవచ్చు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే వారి సీరియల్ నెంబర్ నమోదు చేయించుకోవాలి. ధాన్యంతో పాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, వాడుకలో ఉన్న బ్యాంక్ అకౌంట్ ను కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు అందించాలి. ధాన్యం కొనుగోలు జరిగిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయి" అని అభిలాష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో అభిలాష్ రెడ్డితో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మెండె శంకర్, రావుల వెంకన్న, చిట్టిమల్ల కోటయ్యతో ప, పలువురు రైతులు పాల్గొన్నారు.

# జాతీయ ఎయిడ్స్,హెచ్ఐవి అవగాహన ర్యాలీలో వైద్యులతో కలసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

**ఎల్బీనగర్ ఏప్రిల్ 9 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్,హయత్ నగర్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్, హెచ్ఐవి పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మండల కార్యాలయ ఆవరణం నుండి ప్రారంభమై జాతీయ రహదారి మీదుగా కుంట్లూర్ రోడ్ మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ప్రజలకు హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ... హెచ్ఐవి/ఎయిడ్స్ వంటి వ్యాధులపై సరైన అవగాహన లేకపోవడం వల్ల సమాజంలో అనవసరమైన భయాలు, అపోహలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అన్న విషయాలపై ప్రతి ఒక్కరికి స్పష్టమైన అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, హెచ్ఐవి బాధితులను సమాజం దూరం పెట్టకుండా, వారికి మానసికంగా మరియు సామాజికంగా తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం పెంచడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు వైద్యాధికారి డా. పాపారావు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డా.రవీందర్, ఇబ్రహీంపట్నం డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా.లక్ష్మీ ప్రసన్న, డా.పురుషోత్తం టిబి మెడికల్ ఆఫీసర్,డా.ఆయేషా అబ్దుల్లాపూర్మెట్ మెడికల్ ఆఫీసర్,డా. ప్రియాంక,దిశా సిబ్బంది నరేందర్,రమేష్,టీబీ సిబ్బంది శ్రీనివాస్, విల్సన్, శ్రీరాములు, ఐసిటిసి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, హెచ్ఐవి పై పనిచేస్తున్న ఎన్జీవోలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు నాయకులు, పాల్గొన్నారు.





# అంబేద్కర్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

- అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ రాపోలు నవీన్ కుమార్
- నేరేడుచర్లలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సభ గోడపత్రిక ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ , హుజూర్నగర్(నేరేడుచర్ల) :** ఈనెల 14వ తేదీన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు.అంబేద్కర్ జయంతి సభకు సంబంధించిన గోడపత్రికలను నేరేడుచర్లలో ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం 10 గంటలకు ఎమ్మార్వో కార్యాలయం నుంచి గుర్రపు బగ్గిపై అంబేద్కర్ వేషధారణతో ఉన్న కళాకారుడి తో కూడిన వందలాది వాహనాలతో భారీ ర్యాలీ కోలాట దళాలు డబ్బులు దళాలు ఎన్సిసి విద్యార్థుల ప్రదర్శన సన్నాయి మేళాలు విచిత్ర వేషధారణలతో నేరేడుచర్ల ,పాలకవీడు, గరిడేపల్లి మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సేవా సంస్థలు బీసీ, ఎస్సీ ,ఎస్టీ మైనారిటీ సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ వ్యాపార సంఘాలు విద్యార్థి యువజన మహిళా సంఘాల సభ్యులైన వేలాది మందితో జరగనున్న ఈ ర్యాలీలో సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ర్యాలీ అనంతరం నేరేడుచర్ల రామిరెడ్డి హాస్పిటల్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నామని ఇట్టి సభకు నేరేడుచర్ల పట్టణం లోని మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ,మాజీ ఎంపీపీలు ,మాజీ జెడ్పిటిసిలు సర్పంచులు మాజీ సర్పంచులు పాల్గొని ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు.గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, పెరుమాళ్ళ సతీష్, కల్లూరు మాజీ సర్పంచి పల్లె పంగ నాగరాజు, ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఆవిరేండ్ల నాగేందర్, రామ్ ,సైదులు ,తక్కెళ్ళ నాగార్జున, కొమర్రాజు వెంకట్ సురేష్ బాబు నందిపాటి నరహరి, నవీన్ పాల్గొన్నారు.

# ఈ వేస్ట్ పై అవగాహన కార్యక్రమం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జీహెచ్ఎంసీ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బడంగ్‌పేట్ పరిధిలోని అన్ని డివిజన్లో ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, కంప్యూటర్ ఆపరేటర్లతో సమన్వయం చేసుకొని ఈ-వేస్ట్ సేకరణను నిర్వహించాలని ఆదేశించారు. ఈ-వేస్ట్‌ను సాధారణ చెత్తతో కలిపి పారవేయకూడదని ప్రజలకు అవగాహన, అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# ఘనంగా 'ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమం'

- రాజేంద్రనగర్ లో ఆరోగ్య శిబిరంకు విశేష స్పందన
- అప్రమత్తంగా ఉంటేనే ఆరోగ్యం: డాక్టర్ గద్దె చేతన్




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా రాజేంద్రనగర్ మండల పరిధిలో గురువారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో డాక్టర్ గద్దె చేతన్ సుమారు 250 మంది బాధితులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి అసంక్రమిత వ్యాధులపై స్క్రీనింగ్ నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులను అందజేశారు. వైద్య పరీక్షల అనంతరం డాక్టర్ గద్దె చేతన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు ఆరోగ్య విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కలుషిత నీటి వల్ల వచ్చే అతిసారం (డయేరియా) వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెబుతూ.. సురక్షిత ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రులనే ఆశ్రయించాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలు, పరీక్షలు మరియు మందులను ప్రతి పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అండాలు, అనురాధ, ఆశా కార్యకర్తలు టి. మీనా, ఈ. మీనా తో పాటు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది మరియు నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- చౌటుప్పల్ తాహాసిల్దార్ వీరబాయి



**చౌటుప్పల్,ఏప్రిల్ 9,క్రైమ్ మిర్రర్ :** ఐఐటి –జె ఈ ఈ/నీట్/ఎంసెట్ పరీక్షల అవగాహన కోసం నిర్వహించే ఉచిత గ్రాండ్ టెస్ట్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ ఎమ్మార్వో వీరబాయి అన్నారు. గురువారం రత్నం ఫౌండేషన్ చే నిర్వహించబడుతున్న ఉచిత శిక్షణ కరపత్రంను వారు ఆవిష్కరించి మాట్లాడుతూ.. రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణలో పాల్గొని క్రమశిక్షణగా చదువుకొని ఐఐటి, నీట్, ఎంసెట్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తున్న ఫౌండేషన్ వారిని ఎమ్మార్వో అభినందించారు.రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న జరగబోయే ఐఐటి–జేఈఈ/నీట్/ఎంసెట్ పరీక్షలు అవగాహన కోసం జరిగే మెగా గ్రాండ్ టెస్ట్ను వినియోగించుకోవాలని రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు మల్లేష్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎమ్మార్వో వీరబాయి,, రత్నం ఫౌండేషన్ చైర్మన్ యు.మల్లేష్ , అధ్యాపక బృందం, రామయ్య, మల్లేశ్ , సనా, యాదాద్రి ఆర్ టి ఐ జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు ఓదార్యం...! విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ఫాస్ట్

- కట్టుకాచారాం ఉపాధ్యాయుల కు ప్రశంసలు



**క్రైమ్ మిర్రర్ నేలకొండపల్లి :** నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ను అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ ను రూపొందించారు. కానీ విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సొంత ఖర్చుతో విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ ను అందిస్తున్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ ఫాస్ట్ పథకం ను ప్రవేశపెట్టారు. వేసవి సెలవులు కావటంతో ఒక్కపూట పాఠశాల నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో తల్లిదండ్రులు పనులకు తెల్లవారు జాము నుంచే వెళ్లటంతో విద్యార్థులు ఆకలి తో బడికి వస్తున్న విషయం ను గ్రహించిన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు.తెల్లవారు జాము నుంచే వెళ్లటంతో విద్యార్థులు ఆకలి తో బడికి వస్తున్న విషయం ను గ్రహించిన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు సొంత ఖర్చులతో ప్రతీ రోజు బ్రేక్ఫాస్ట్ ను అందిస్తున్నారు. పాఠశాలలు ముగిసే వరకు ప్రతీ రోజు రోజుకో రకం బ్రేక్ఫాస్ట్ ను అందించనున్నట్లు తెలిపారు. తన సొంత ఖర్చులతో 40 మంది విద్యార్థులకు ప్రతీ రోజు బ్రేక్ఫాస్ట్ ను అందించే ఏర్పాట్లు చేశారు. విషయం ను తెలుసుకున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కు చేరుకుని ఉపాధ్యాయులను అభినందించారు. ఇటీవల ఈసీఆర్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెచ్యం. రామదాసును గ్రామస్తులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ అవగాహన వాకథాన్



**మంచిర్యాల ఏప్రిల్ 9(క్రైమ్ మిర్రర్) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దిశ నిర్వహణలో స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం వాకథాన్ చేపట్టారు.ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో అప్రమత్తత అవసరమని, బాధితులపై వివక్ష చూపకూడదని, సురక్షిత జీవనశైలిని పాటించడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. ఎన్. అనిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వేదవ్యాస్,డా.సుధాకర్ నాయక్, డా.అరుణ,డా. శ్రీమన్నారాయణ, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుజాత, మాస్ మీడియా ఆఫీసర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.



# రహదారులపై 'వడ్ల' దిబ్బలు..

- వాహనదారులకు మృత్యుపాశాలుగా ధాన్యం కుప్పలు

**నల్లగొండ నిఘా ప్రతినిధి క్రైమ్ మిర్రర్:** చండూర్ కనగల్ మార్గంలో ప్రయాణం ఇప్పుడు ప్రాణాలతో చెలగాటంగా మారింది. కురంపల్లి నుండి కనగల్ వరకు ప్రధాన రహదారి పొడవునా, రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పలు వాహనదారులకు ఇబ్బందులుగా మారాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను, ఆరబెట్టుకోవడానికి సరైన కల్లాలు లేక, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు కనిపించక, రైతులు అనివార్య పరిస్థితుల్లో రోడ్లను ఆశ్రయిస్తున్నారు. అయితే రహదారికి ఇరువైపులా, కొన్ని చోట్ల ఏకంగా రోడ్డు మధ్యలో కూడా, వడ్లను ఆరబోయడంతో వాహనాలు వెళ్లడానికి, కనీసం దారి లేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ ధాన్యం కుప్పలు, బైక్ పై వెళ్లే వారికి మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ఇక్కడ రైతులను తప్పుబట్టడం కంటే, వారి ఇబ్బందులను గమనించి తగిన సౌకర్యాలు కల్పించడంలో, అధికార యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. పొలాల్లో, గ్రామ శివార్లలో ధాన్యం ఆరబోసుకునేందుకు సరైన వేదికలు లేకపోవడం వల్లే, రైతులు ప్రాణాలకు తెగించి మరీ రోడ్లపైకి వస్తున్నారు. ఒకవైపు అన్నదాతల ఆవేదన, మరోవైపు ప్రయాణికుల ప్రాణ భయం.. ఈ రెండింటి మధ్య నలుగుతున్న సామాన్యుడి గోడును వినేవారెవరు? రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల, పెను ప్రమాదం సంభవించకముందే యంత్రాంగం మేల్కోవాలి. కేవలం నిబంధనలు విధిస్తే సరిపోదు, రైతులకు ధాన్యం ఆరబోసుకునేందుకు ప్రత్యామ్నాయ స్థలాలను వెంటనే ఏర్పాటు చేయాలని, అదే సమయంలో రహదారుల వెంట ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటూ, అటు రైతుకు నష్టం కలగకుండా, ఇటు వాహనదారుల ఊపిరికి చిల్లు పడకుండా సమన్వయంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ రహదారిపై రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

- మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్,ఏప్రిల్ 9,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం,ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జంగం సత్తమ్మ, ముటుకులోజు శ్రీనివాస చారి కి మునుగోడు అభివృద్ధి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం లక్కారం గ్రామ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ధర్మోజి గూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహా ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ప్రభుత్వము ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన చింతల ఉమామహేశ్వరి

**చౌటుప్పల్, ఏప్రిల్ 9, క్రైమ్ మిర్రర్:** జాతీయ రహదారి 65 విస్తీర్ణంలో భాగంగా చౌటుప్పల్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. బస్టాండ్ దగ్గర అండర్ పాసింగ్ ఇవ్వాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని చౌటుప్పల పురపాలక సంఘం 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్, 17 వార్డు కు చెందిన గంట్ల బుచ్చిరెడ్డి చెల్లమ్మ, తూర్పాటి నరసింహ, తూర్పాటి శంకర్, మున్సిపల్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, మున్సిపల్ ఐఎన్ టియుసి అధ్యక్షులు ముత్యాల గణేష్, 17వ వార్డు అధ్యక్షులు ఎస్.కె యూసుఫ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాదాని రాధ,పెద్దగోని అంజయ్య, గౌడ్, అంబటి మహేష్, ముత్యాల మహాలక్ష్మి, సుర్కంటి వైష్ణవి, ఎడ్ల సత్యమ్మ, నల్ల లింగారెడ్డి, తూర్పాటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**చౌటుప్పల్, ఏప్రిల్ 9,క్రైమ్ మిర్రర్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో పబ్బు సత్యం పద్మ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ పిల్లలమరి మధుసూదన్, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఇందిరమ్మ ఇంటి గృహ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీలో 200 రోజులు పని దినాలు కల్పించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**చౌటుప్పల్, ఏప్రిల్ 9, క్రైమ్ మిర్రర్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించి, రోజు కూలీ రూ. 800 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం చౌటుప్పల మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి కార్మికుల సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీలు పనిచేస్తున్న కార్మికులు ఎండలో ఎండుతూ అనేక కష్టాలు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. 2005లో చట్టం రూపొందించినాడు కార్మికుల పని ప్రదేశంలో నీడ కోసం టెంటు, తాగడానికి నీళ్ళు, మెడికల్ కిట్లు, పనిముట్లు ఇవ్వాలని నిర్ణయం చేసి ఇచ్చారని కానీ మోడీ అధికారంలో వచ్చిన తర్వాత ఏ ఒక్కటి లేకుండా ఎత్తివేసారని విమర్శించారు. మౌలిక వసతులు లేక ప్రతి సంవత్సరం వేసవికాలంలో రాష్ట్రవ్యాప్తంగా వందలాదిమంది కార్మికులు పిట్టలాగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మరోపక్క గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని పేరు మార్చి జిరాంజి చట్టం తెచ్చి పాత చట్టంలో ఉన్న హక్కులను మొత్తం కూడా కాలరాశాడని ఉన్నారు. మోడీ అవలంబిస్తున్న విధానాల వల్ల కార్మికులు పనికి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. రెండు పూటల ఫోటో పేరుతో కార్మికులను వేధిస్తున్నారని విమర్శించారు. 125 రోజులు పని కల్పిస్తున్నామని గొప్పలు చెబుతున్న బిజెపి మోడీ



ప్రభుత్వం 60 రోజులు వ్యవసాయం పేరుతో పని బంద్ చేస్తున్నారని తెలిపారు. కార్మికులు తమ హక్కులను అడగకుండా ఇష్టమొచ్చిన విధంగా కొత్త చట్టాన్ని రూపొందించారని ఈ చట్టము కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ చట్టం, 100 రోజుల పని ఉండదని అన్నారు. మోడీ తీసుకొచ్చిన నూతన చట్టానికి వ్యతిరేకంగా, మన ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం, హక్కుల కోసం కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు మానే సాలయ్య, మండల ఉపాధ్యక్షులు యాట బాలరాజు, డివైఎఫ్ఐ మండల నాయకులు జంగిలి సాయి, మల్లెబోయిన కృష్ణ , కార్మికులు గంగాదేవి సత్తమ్మ, విజయ, భాగ్యమ్మ, పూలమ్మ , కంచర్ల రూపమ్మ , లలిత, వసంత, రాధ, జయమ్మ, అండమ్మ, అన్యాలపు అరుణ, మంగమ్మ, వసంత , సుత్తమ్మ , కొండ కౌసల్య, మల్లమ్మ, రాధ, శోభ, మంజుల, లక్ష్మమ్మ, బందెల లక్ష్మి, శోభ, దోనూరు సునీత, పినింటి కమలమ్మ, చంద్రకళ,గువ్వల వరలక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

**మంచిర్యాలలో అవగాహన వాకథాన్**

**మంచిర్యాల, ఏప్రిల్ 9 (క్రైమ్ మిర్రర్):** ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన అవసరమని, అప్రమత్తతతోనే వ్యాధిని అరికట్టవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. అనిత అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, దిశ సంస్థ నిర్వహణలో స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో గురువారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా ఎయిడ్స్ అవగాహన,నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకథాన్ చేపట్టారు. ఈ సందర్భంగా డా. అనిత మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అపోహలు తొలగించుకోవాలని,సురక్షిత జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వేదవ్యాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితులపై వివక్ష చూపకుండా మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు.ఆసుపత్రి ప్రాంగణం నుంచి పట్టణ వీధుల్లో నిర్వహించిన వాకథాన్‌లో వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ఎయిడ్స్ నివారణ నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.



వ్యాధిపై జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ అండ్ లెప్రసీ పీఓ డా. సుధాకర్ నాయక్, ఎంసీహెచ్ పీఓ డా. అరుణశ్రీ, ఆర్ఎంఓ డా. శ్రీమన్నారాయణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత పాల్గొన్నారు.ఇతరులలో డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీహెచ్ఓలు నామ్‌దేవ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, దిశ సీపీఎం నీలిమ, డీఎండీఓ సంతోష్, ఐసీటీసీ సిబ్బంది శ్రీనివాస్, నరేందర్, నర్మద పాల్గొన్నారు.వీరితో పాటు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, స్నేహ ఎన్జీఓ ప్రతినిధులు, లింక్ వర్కర్స్ స్కీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వైద్య సేవలు అందిస్తాం

**డిప్యూటీ డిఎంహెచ్ఓ భీమా నాయక్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వృద్ధులకు ఎల్లవేళలా వైద్య సేవలు అందిస్తామని డిప్యూటీ డీఎంహెచ్ ఓ భీమా నాయక్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో గురువారం జి జి హెచ్, రఘుపతి పేట పి.హెచ్.సి సబ్ సెంటర్ వైద్యులు , సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు రక్త పరీక్షలు, బిపి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భీమా నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో వృద్ధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏప్పుడు ఏ



అవసరం ఉన్న సేవలందించేందుకు వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రఘుపతిపేట పిహెచ్ సి డాక్టర్ అత్త ఉల్లా ఖాన్, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ వర్షిత్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రమోద్, బి ఎస్ కే ప్యాలెట్ సేవా కేంద్రం నర్సింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఫిజియోథెరపిస్ట్ లలిత, వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ పద్మ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, వృద్ధులు,తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చండూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ ధోటీ నారాయణ అన్నారు.మండలములోని పిఏసిఎస్ ఐకేపీ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ప్రారంభించారు..మునుగోడు, గూడాపూర్,ఉకోండి, చల్మెడ గ్రామాల్లో ప్రారంభించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలనీ సూచించారు..సర్పంచులు పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,నన్నూరి భూపతి రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,.ఏఈఓ రమేష్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,వార్డు సభ్యులు పందుల లింగస్వామి,యాసరాని దినేష్,,సొసైటీ ఇంచార్జీ కె రమేష్,,సొసైటీ సెక్రెటరీ పాలకూరి సుఖేందర్ గౌడ్,అశోక్ రెడ్డి,చంద్రశేఖర్,అనిల్,వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు,సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

# పిట్లం ఎస్సైగా ఆంజనేయులు పదవి బాధ్యతలు స్వీకరణ



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల ఎస్సైగా ఆంజనేయులు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.గతంలో గాంధారిలో ఎస్సైగా విధులు నిర్వహించి ఆయన,బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై టి.వెంకట్రావు బాన్సువాడకు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ....శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి,శుభాకాంక్షలు తెలిపారు.

# మై భారత్ జిల్లా అధికారిని కలిసిన యువజన సంఘాల ప్రతినిధులు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** మైభారత్ ఖమ్మం జిల్లా అధికారి చింతల అన్వేష్ స్టేట్ డైరెక్టర్ గా పోదొన్నతి పొందిన సందర్భంగా యువజన సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కనిచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది. ఖమ్మం జిల్లా మై భారత్ కు పూర్తి స్థాయి అధికారిగా రాంబాబు ను నియమించడం పట్ల యువజన సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ అధికారి కె భానుచందర్ తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య సభ్యులు డి .నరేష్ డి నరేందర్,కే సాయి గణేష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఉష యువజన మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ నోట్లతో మోసాలు

- పశ్చిమ ఆఫ్రికా నిందితుడిని అరెస్ట్ చేసిన తిప్పర్తి పోలీసులు.
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎస్పీ పవార్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నకిలీ నోట్ల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న, పశ్చిమ ఆఫ్రికాకు చెందిన విదేశీ నిందితుడిని నల్గొండ జిల్లా తిప్పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ వెల్లడించిన వివరాల ప్రకారం, పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశానికి చెందిన గోయిటా సౌంగాలో (53) అనే వ్యక్తి, సుమారు రెండేళ్ల క్రితం భారత్‌కు వచ్చి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని టోలిచౌకిలో నివాసముంటున్నాడు. ఇతను జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో, తన సహచరుడు సల్మాన్ అలియాస్ ఉమా దాలియాతో కలిసి, నకిలీ కరెన్సీ మోసాలకు తెరలేపాడు. ఒక లక్ష రూపాయల అసలు కరెన్సీ ఇస్తే, దానికి బదులుగా ఐదు లక్షల విలువైన, 500 నోట్లు ఇస్తామని బాధితులను నమ్మించేవారు. నల్లటి రంగు పూసిన నోట్లను ఒక ప్రత్యేక రసాయనంతో కడిగితే, అవి అసలు నోట్లుగా మారుతాయని నమ్మించి, బ్లాక్ మనీ తరహాలో ప్రదర్శన ఇచ్చి, ప్రజలను బురిడీ కొట్టించేవారు. ఇటీవల ఏప్రిల్ 6న తిప్పర్తి మండలంలోని మల్లేపల్లి నందు, వారిగూడెం వద్ద వంగూరి జానయ్య అనే వ్యక్తిని నిందితుడు సంప్రదించి, ఒక లక్ష అసలు కరెన్సీ తీసుకుని 5 లక్షల విలువైన నోట్ల కట్టను ఇచ్చాడు. ఆ కట్టలో పైన నాలుగు అసలు నోట్లు ఉంచి, లోపల నల్లటి కాగితాలు పెట్టి మోసం చేశాడు. ఇంటికి వెళ్లిన బాధితుడు రసాయనంతో కడిగినా ఫలితం లేకపోవడంతో, తాను మోసపోయానని గ్రహించి తన స్నేహితుడి సహాయంతో, నిందితుడిని మళ్లీ సంప్రదించాడు. మరో రెండు లక్షలు ఇస్తామని, పది లక్షల విలువైన నోట్లు కావాలని కోరడంతో, ఈ నెల 9వ తేదీన తిప్పర్తి రైల్వే స్టేషన్ వద్దకు, వచ్చిన నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితుడి నుంచి నాలుగు కట్టల బ్లాక్ పేపర్లు, రసాయన ద్రావణం, పౌడర్, ఒక మొబైల్ ఫోన్, నాలుగు ఒరిజినల్ 500 రూపాయల నోట్లను, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పవార్ సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించిన డీఎస్పీ శివరాంరెడ్డిని, సీఐ కొండల్ రెడ్డిని, ఎస్ఐ శంకర్ తో పాటు సిబ్బందిని ఆయన అభినందించారు.

# పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ కామన్ పల్లి వెంకటయ్య మాతృమూర్తికి నివాళులర్పించిన నాయకులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కుల్కచర్ల పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ కామన్ పల్లి వెంకటయ్య మాతృమూర్తి కామన్ పల్లి నర్సమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు పలువురు నాయకులు పూలమాలలు నివాళులు అర్పించారు. వెంకటయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, పరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షులు భక్త కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడవ రవీందర్ నాయక్, విఠల్ నాయక్, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, గ్రామపంచాయతీ కారోబార్ దండు వెంకటయ్య, కర్రి ప్రకాష్ నాగని ఆంజనేయులు, దొమ్మ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పాయిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కె నర్సింలుకు ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ప్రభుత్వ ఉద్యోగస్తులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పనిచేస్తే ఎక్కడైనా ఎప్పుడైనా సన్మానాలు ప్రశంసలు అందుకుంటారు. వికారాబాద్ జిల్లా ఉపాధి హామీ పథకం డిఆర్డిఓ ఆదేశానుసారం ఇప్పాయిపల్లి గ్రామ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కుర్రుంపల్లి నరసింహులు గౌడ్ డిఆర్ డిఓ ఏపీ డి అలాగే పరిధి నియోజకవర్గ ఎంపీడీవోల చేతుల మీదుగా గణ సన్మానం చేయడం జరిగింది. ఇప్పాయిపల్లి గ్రామంలో ఈ సంవత్సరం వంద మందికి పైగా పని కలిపించినందుకు వారికి ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్, పరిగి ఎంపీడీవో కరీం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందించాలి

- సీతారాంపల్లి జెడ్పీహెచ్ఎస్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**మంచిర్యాల, ఏప్రిల్ 9 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు, రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వేసవి దృష్ట్యా ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా సయ్యద్ అమీర్ నియామకం



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహేన్జీ కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి చీఫ్ సెక్టార్ ప్రబారి అంతర్ సింగ్ రావు ఎక్స్ ఎమ్మెల్సీ మరో చీఫ్ సెక్టార్ ప్రబారి సురేష్ ఆర్య ఆదేశానుసారం రాష్ట్ర కోఆర్డినేటర్ బి చంద్రశేఖర్ ముదిరాజ్ గారి సమాచారం మేరకు చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా సయ్యద్ అమీర్ ను నూతనంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా జోన్ 4లో చేవెళ్ల పార్లమెంట్ బాధ్యతలు అప్పగించినందుకు తన వంతు బాధ్యతగా బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోతానని బీఎస్పీ పార్టీని ప్రజలలోనికి తీసుకుపోయి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని సయ్యద్ అమీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిఎస్పి పార్టీ అధ్యక్షులు దండు వెంకట్ బిఎస్పి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చే ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్, ఏప్రిల్ 9, క్రైమ్ మిర్రర్:** రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో జై కేసారం గ్రామానికి చెందిన గంజి జనార్దన్ కు 15వేల రూపాయలు, లింగారెడ్డిగూడెం కు చెందిన బోదుల చిన్న పెంటయ్య కుటుంబానికి 15000 రూపాయలు, చౌటుప్పల్ హనుమాన్ నగర్ కాలనీకి చెందిన పొట్టిపెల్లి శివకుమార్ కుటుంబానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ట్రస్ట్ సభ్యులు ఎంఏ ఖయ్యూం, నల్ల నరసింహా చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊదరి యాదయ్య, సురకంటి భగవంతు రెడ్డి, ఎస్.కె చిన్న రసూల్ పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లికార్జున్ ఖర్గే పై చర్యలు తీసుకోవాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై హింసను ప్రేరేపించేలా "చంపాలి" వంటి తీవ్ర వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపిన బిజెపి నేతలు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రమాదం ఉన్నందున, బాధ్యత గల నాయకులు మరియు ప్రజాప్రతినిధులు తమ మాటల్లో సంయమనం పాటించాలి. ఈ నేపథ్యంలో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లికార్జున్ ఖర్గే పై చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తు బడంగపేట్ బస్టాండ్ వద్ద రాళ్లగూడెం రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదని, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ జిల్లా సెక్రెటరీ రావుల మల్లేష్, కొంత మురళీధర్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, చిత్రం శ్రీనివాస్, లాలా సందీప్ సైదులు, సామ సుధాకర్ రెడ్డి, అంకం గారి శ్రీనివాస్ గౌడ్, బంగారు రాహుల్, కావ్య పద్మజ, సామ సుధాకర్ రెడ్డి, భరత్ ముదిరాజ్, ఆంజనేయులు, అరవింద్, మణికాంత్ గౌడ్, బంగారు సురేష్, నవారు రోహిత్ రెడ్డి, కిరణ్ రాజ్, శ్రీనివాస్ చారీ, గిరి భువనచంద్ర, మహేష్, పాశం శివ తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లు పారదర్శక పాలన అందించాం

- వాస్తవికతతో కూడిన సమాచారాన్ని అందించాలి
- పాలకవర్గ తీర్మాన బడ్జెట్ తోనే పనులు చేపట్టాం
- అవగాహన లేని ఆరోపణలు మానుకోవాలి : చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని వస్తున్న వార్తలు, అసత్య ప్రచారాలు చాలా దురదృష్టకరం బాధాకరమని మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. ఈ అంశంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియాలో బడంగ్పేట్ కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని వస్తున్న వార్తలు, అసత్య ప్రచారాలు చాలా దురదృష్టకరం బాధాకరమని, గత ఐదు సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ప్రజలతో మమేకమై నూతనంగా ఏర్పాటైన కాలనీలకు వసతులు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రతి క్షణం ప్రజల కోసం పని చేసిన మా పాలకవర్గానికి ఇటువంటి వార్తలు చాలా బాధ కలిగిస్తున్నాయని, ఇది ఒక రకంగా మొత్తం బడంగ్ పేట్ ప్రజలు కూడా బాధ పడుతున్న అంశంగా నేను భావిస్తున్నానని, ఆరోపణలు చేస్తున్న నాయకులు, వాటిని వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేస్తున్న మీడియా ప్రతినిధులు కూడా ఈ వాస్తవాలు గ్రహించేలా ప్రజలకు చేరవేసేలా ఆశిస్తున్నానని, మా పాలకవర్గం 2020 జనవరి 27వ తేదీ నుండి 2025 జనవరి 25వ తేదీ వరకు కొనసాగిందని పాలకవర్గంలో మేయర్ గా ఆదరించిన ప్రజలకు, సహకరించిన తోటి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలకు వారికి జవాబిదారిగా ఉన్నందున ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు బడంగ్ పేట కార్పొరేషన్ లో భారీ స్థాయిలో అవినీతి జరిగినట్టు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, మా పాలకవర్గం ఐదేళ్ల పదవీ కాలంలో మేము పారదర్శక పాలన అందించామని, కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు చేయడానికి ప్రతి సంవత్సరం ఒక బడ్జెట్ తీసుకోవడం జరుగుతుంది, బడ్జెట్ కు సంబంధించిన ఎజెండా కాపీని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మరియు జిల్లా కలెక్టర్ కి అందజేయడం జరుగుతుంది, ఆ విధంగా అందజేసిన బడ్జెట్ కు సంబంధించిన సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో సభ్యులందరి ఆమోదంతో బడ్జెట్ ఆమోదించి, ఆ సంవత్సరానికి కావలసిన నిధులను అందరికీ తెలిసే విధంగా బడ్జెట్ కాపీ అందజేయడం జరుగుతుందని, తమ పాలకవర్గం కొనసాగిన ఈ ఐదు సంవత్సరాలలో మునిసిపల్ నిబంధనల ప్రకారం సభ్యులందరి ఆమోదంతో ఎజెండాలో పొందుపరిచిన అంశాలకు విరుద్ధంగా ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని, ఒకవేళ ఏ విధమైన అవకతవకలు అక్రమాలు జరిగినా దానికి తమ పాలకవర్గం పూర్తి బాధ్యత వహిస్తుందని, దీనిపై మా యొక్క పాలకవర్గం ఎటువంటి విచారణకైనా సిద్ధమని, ఇక్కడ అభివృద్ధి కన్నా అవినీతే ఎక్కువ జరిగిందని ప్రతిపక్షాలు విమర్శించడం, అది కూడా వాళ్లే ఓసారి 120 కోట్లు అని, ఇంకోసారి 150 కోట్లు అని ప్రచారం చేయటం భావ్యం కాదని, ప్రతి కాలనీలో సిసి రోడ్లు గాని డ్రైనేజీలు గాని ఏ అభివృద్ధి అయినా అందులో ప్రతి ఒక్క కార్పొరేటర్ ను ఇన్వాల్వ్ చేస్తూ వాళ్ళు ఇచ్చిన లెటర్లను సంబంధిత అధికారులకు ఫార్వర్డ్ చేసిన తర్వాతనే ఎజెండా తయారు చేయడం జరిగిందని అన్నారు. గత కొంత కాలంగా ఒక పార్టీకి చెందిన నాయకులు బాలాపూర్ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం పనుల్లో అవినీతి జరిగిందని తప్పుడు ప్రచారాలు చేస్తూ పూట గడుపుతున్నారు అతనికి అవగాహన ఉందో లేదో అది 2024 ఆగస్టులో జరిగిన తీర్మానం 2025 సెప్టెంబర్ లో టెండరు అయితే పని పూర్తి కాకుండా బిల్లు ఎలా వస్తుంది దాంట్లో అవినీతి ఎలా జరుగుతుందో ఇలాంటి తెలివి తక్కువ ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఇలాంటి నాయకులను ప్రోత్సహిస్తున్న నాయకులు కూడా ఒక్క సారి ఆలోచించుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రచారాలు బంద్ పెట్టి బడంగ్ పేట్ అభివృద్ధి ఎలా అనేది ఆలోచించాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు బలిగని జంగయ్య, మేకల సంజీవ, నీరుడు శ్రీరాములు, ఉమేష్, నయనచారి, గొరిగే శ్రీశైలం, ప్రవీణ్, గోవర్ధన్ రెడ్డి, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కౌన్సిలర్ నాజియా మక్బూల్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ పేర్కొన్నారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డులో ఉన్న పాత మున్సిపాలిటీ కార్యాలయంలోని బస్తీ దవాఖానలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, జ్వరం వంటి సామాన్య రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అన్యూహ స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు రేష్మబేగం,వైద్య శిబిరం,బస్తీ దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి వీరబాబు కు ఘన సన్మానం



**క్రైమ్ మిర్రర్ నేలకొండపల్లి:** ప్రముఖ ప్రజా కవి చిలకబత్తిని వీరబాబు ను ఘనంగా సన్మానిం మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం లో తన ప్రతిభ ను చూపారు. దీంతో నిర్వాహకులు ఉత్తమ కవిగా ఎంపిక చేసి అవార్డు ను అందుకున్నా ప్రపంచ శాంతి కాంకిస్తూ తన కవిత్వంతో విశేషంగా అకట్టుకునా ఈ మేరకు ప్రపంచ రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు బుద్ధప్రసాద్ చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గుత్తికొండ సుబ్బారావు, సాధనాల నాయుడు, లెనిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ గ్యాస్ పనులకు వేగం పెంచండి: కలెక్టర్ కుమార్ దీపక్

- 24 గంటల్లో అనుమతులు.. ఆలస్యమైతే డీమ్డ్ పర్మిషన్
- శాఖల సమన్వయంతో విస్తరణ వేగవంతం చేయాలని ఆదేశం

**మంచిర్యాల ఏప్రిల్ 9 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీపీ ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్‌లతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటల్లో మంజూరు చేయాలని స్పష్టం చేశారు. నిర్దిష్ట గడువులో అనుమతులు ఇవ్వకపోతే 'డీమ్డ్ పర్మిషన్'గా పరిగణిస్తామని తెలిపారు. పనుల వేగవంతానికి అనుమతుల ప్రక్రియను సరళీకరించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్‌పీజీ సరఫరాలో అంతరాయాలను దృష్టిలో ఉంచుకుని పైప్‌లైన్ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. గ్యాస్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించి రెంటల్, లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేసినట్లు తెలిపారు.సంస్థలకు 24 గంటల పని సమయం కల్పిస్తూ, శబ్ద కాలుష్య నిబంధనలు పాటించేలా



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులు నిరాటంకంగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పీఎన్‌జీ, ఎల్‌పీజీ సరఫరాల మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కౌన్సిలర్ నాజియా మక్బూల్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ పేర్కొన్నారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డులో ఉన్న పాత మున్సిపాలిటీ కార్యాలయంలోని బస్తీ దవాఖానలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, జ్వరం వంటి సామాన్య రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అన్యూహ స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా



ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు రేష్మబేగం,వైద్య శిబిరం,బస్తీ దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వము యువతకు మంచి అవకాశాలు కల్పిస్తుంది

- ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలో కందటి జాన్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామా ఎలక్ట్రానిక్స్ అండ్ ఫర్నిచర్స్ దుకాణ సముదాయమును రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం అనంతరం షాప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి ఆయన మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలని వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము యువతకు మంచి అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్,గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు, కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య కుక్కల మోహన్, దేశపాక



లతా రాజేష్‌ఏ,ర్పుల పరమేష్, బొబ్బిలి సందీప రామిరెడ్డి,నాయకులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,జడల చిన్న మల్లయ్య్య వనమా వెంకటేశ్వర్లు, ఎదులపూరి కృష్ణ,ఇమ్రాన్, కందాటి కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రలను త్వరగా ప్రారంభించాలి

రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని గ్రామాలలో గల ధాన్యం కోలుగోలు కేంద్రలను త్వరగా ప్రారంభించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యని మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి కోరారు.రైతు ఎంతో కష్టమోడిచి పండించిన పంటను దళరుల చేతులలో మోసపోకుండా చూడాలంటే ప్రభుత్వం త్వరగా ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులకు ధాన్యం అరబెట్టుకోవటానికి వీలుగా సరిపడా సదుపాయలను ఏర్పాటు చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రల వద్ద మంచి నీరు, మజ్జిక పాకెట్స్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నారు.

# నేరు మంత్రి పొంగులేటి పర్యటన నేలకొండపల్లి

**క్రైమ్ మిర్రర్ నేలకొండపల్లి :**



రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి, కూసుమంచి మండలాలలో శుక్రవారం పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొనాలి గోవిందరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లారు. మారుమంగ్ మండలంలో వెంకటాపురం లో ఇందిరమ్మ ఇక ప్రారంభోత్సవం చేగొమ్మ లో సోసైటీ గోదాం ప్రారంభం, కూసుమంచి క్యాంపు కార్యాలయం లో ఆర్ఎఫ్ చెక్కులను అందించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకురాలు పాకనాటి సంగీత ను అదే విధంగా ఇటీవల మృతి చెందిన సిలివేరు సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని నాదేపల్లి, బైరవునిపల్లి, గువ్వలగూడెం, అప్పలనరసింహాపురం, కట్టుకాచారాం గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. కావునా, కార్యకర్తలు. నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని పర్యటన ను విజయవంతం చేయాలని కోరారు.

# నేలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ

మండల నాయకుడు కొమ్మూరి నరేష్

**క్రైమ్ మిర్రర్ నేలకొండపల్లి :** రేపు నేలకొండపల్లిలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నేలకొండపల్లి మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పాల్గొన్నానురు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్మూరి నరేష్ ఈ నెల 10వ తేదీన అనగా శుక్రవారం (రేపు) మధ్యాహ్నం 03.30గంటలకు నేలకొండపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నేలకొండపల్లి మండల పరిధిలోని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగనుంది.కావున ఆయా గ్రామాలల్లో ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం గమనిక : లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రాగలరు....



# పాఠశాల కూల్చివేత అనుమానాస్పదం వెంటనే విచారణ జరగాలి






**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 09:**పట్టణ నడిబొడ్డున ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నం జరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. ఈ క్రమంలోనే పాఠశాల భవనాన్ని రాత్రికి రాత్రి కూల్చివేయడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఈ ఘటనపై కలెక్టర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం శ్రీనగర్ కాలనీలో మంగళవారం రాత్రి కూల్చివేసిన పాఠశాల భవనాన్ని బీజేపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఫోన్ చేసి కలెక్టర్, డీసీపీకి ఫిర్యాదు చేసే వరకు కూల్చివేతలు కొనసాగాయని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణకు పాఠశాల అడ్డంకి కాకపోయినా ఎందుకు కూల్చివేశారో, ఎవరి ఆదేశాలతో ఈ చర్య జరిగిందో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దపాఠశాల ప్రహరీ ముందు ఉన్న దుకాణాలు తొలగించకుండా, ప్రహరీకి పది అడుగుల దూరంలో ఉన్న భవనాన్ని రాత్రికి రాత్రి కూల్చివేయడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. 1962కు పూర్వం నుంచే అక్కడ పాఠశాల ఉందని, భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ఆధారాలు, సర్వే రిపోర్టులు తన వద్ద ఉన్నాయని తెలిపారు. భూమి విషయంలో కొందరు సృష్టించిన వివాదం కోర్టుల్లో కొట్టివేయబడిందని గుర్తు చేశారు. పాఠశాల స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించిన ఆయన, కలెక్టర్ స్పందనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింగరావు, బీజేపీ నాయకులు ఈర్ల రాజు ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా, బైండ్ల కుమార్, శంషాబాద్ రాజు ముదిరాజ్, కొండా లక్ష్మణ్, సుజాత, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.





# ఆపదలో ఆపన్నహస్తం

**తుర్కయంజాల్, ఏప్రిల్ 9:** ఆపదలో ఉన్న తెలంగాణ ఉద్యమకారుడు నక్క జంగయ్యగౌడ్ కుటుంబానికి టీజీ కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అండగా నిలిచారు. జంగయ్యగౌడ్ కూతురు అనూష కాలేయం సమస్యతో బాధపడుతోంది. ఆరోగ్యం బాగుపడాలంటే వైద్యులు రూ. 80లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన జంగయ్యగౌడ్ అంత ఖర్చుపెట్టి వైద్యం చేయించుకునే పరిస్థితి లేదు. దీంతో విషయం తెలుసుకున్న కొత్తకుర్మ సత్తయ్య రూ. 20వేల చెక్కును జంగయ్యకు అందించారు. అలాగే ప్రభుత్వంతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి వైద్య ఖర్చులకు అయ్యే డబ్బు సమకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు. జంగయ్యకు సాయం చేయదలిచినవారు ఫోన్ నెంబర్ 9347096677ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు జెనిగె విష్ణువర్దన్, కొంతం యాదిరెడ్డి, కారింగుల నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలి

**వైయస్సార్ తో కొట్లాడి ఉదయ సముద్రం ప్రాజెక్టు తీసుకువచ్చింది కోమటిరెడ్డి వెంకటరెడ్డి....**

పెండింగ్లో ఉన్న పది శాతం పనులను టీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో పూర్తి చేయలేదని ఎమ్మెల్యే అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు కొట్లాడి మరి తీసుకొచ్చింది ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు అని, 90 శాతం పూర్తయిన ఆ ప్రాజెక్టును కావాలని 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ పక్కన పెట్టిందని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మిగిలిన 10 శాతం పనులని పూర్తి చేసి భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీసుకొచ్చి పంపులను ఓపెన్ చేశామని గుర్తు చేశారు.డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని రెండు లక్షల ఎకరాల ఆయకట్టుకు ఎక్కడినుండి నీటిని తీసుకురావాలో అనే అంశాన్ని వదిలిపెట్టి కేవలం కమిషన్ల కోసమే బీఆర్ఎస్ పార్టీ రిజర్వాయర్ లు కట్టి వదిలిపెడితే,తమ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని తరలించడానికి 1800 కోట్ల రూపాయలను మంజూరు చేయించానని ఆ పనులను మొదలయ్యాయని అన్నారు. బ్రాహ్మణ వెల్లెముల లో ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని గ్రామాలకు శాశ్వతంగా సాగునీరు, తాగునీరు అందించడానికి భూసేకరణ పనులు జరుగుతున్నాయన్నారు.

**ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిస్వార్థంగా నిజాయితీగా పనిచేస్తున్న....**

మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిస్వార్థంగా నిజాయితీగా పని చేస్తున్నానని, ఇటీవల కొంతమంది తమ స్థాయికి మించి మాట్లాడుతున్నారని అన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు రాజకీయాలు మాట్లాడుకోవాలి రాజకీయాలు లేనప్పుడు అభివృద్ధి మీదనే దృష్టి పెట్టాలని అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు 31 సబ్ స్టేషన్లు నిర్మాణం అయితే తమ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాలలోనే 24 సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రస్తుతానికి 132 కెవి సబ్ స్టేషన్ లు మూడు ఉండగా, మరో మూడు 132 కెవి సబ్ స్టేషన్లు మంజూరు చేయించాను అన్నారు.రాబోయే 25 -30 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని మునుగోడు నియోజకవర్గంలో లో ఓల్టేజీ సమస్య లేకుండా చూడడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రజలు పాల్గొన్నారు.

